ప్రజలను మోసం చేస్తున్న చంద్రబాబు



పులివెందుల రూరల్ : ర్యాలీలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు

- ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి
- కూటమి ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్
- ఏడాది చంద్రబాబు పాలన ధ్వజమెత్తిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి ఎస్వీ సతీష్ కుమార్‌రెడ్డి, చిత్రంలో ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

పులివెందుల : నెరవేర్చలేని హామీలిస్తూ ప్రజలను సీఎం చంద్రబాబు మోసం చేస్తున్నారని ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ధ్వజమెత్తారు. బుధవారం పులివెందులలో మాజీ సీఎం, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా పాత ఎమ్మెల్యే ఆఫీస్ నుంచి ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్వీ సతీష్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీ ర్యాలీగా వెళ్లి ఆర్డీఓ చిన్నయ్యకు వారు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వైఎస్ అవినాష్‌రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి కష్టాలు మొదలై సంవత్సరం పూర్తయ్యిందన్నారు. సూపర్ సిక్స్ పథకాలే కాకుండా మరో 143 హామీలు ఎన్నికలప్పుడు ఇచ్చారన్నారు. ఇప్పటివరకు ఒక్క హామీను కూడా నెరవేర్చలేని విమర్శించారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వాటర్ గ్రిడ్ పథకం రూ.400కోట్లు వెచ్చించి చిత్రావతి నుంచి పులివెందుల నియోజకవర్గంలోని చక్రాయపేట వరకు, సింహాద్రిపురంలోని పైడిపాలెం వరకు ప్రతి ఇంటికి వాటర్ ఇవ్వాలని చెప్పి వాటర్ గ్రిడ్ పథకం ద్వారా ఇంటింటికి నీటిని ఇచ్చే పథకానికి శ్రీకారం చుట్టారన్నారు. ఈ పథకం నిర్మాణంలో ప్రధానంగా డీఐ పైపులైన్, జీఐ పైపులైన్, పీవీసీ పైపులైన్ ఉంటాయని, ఓహెచ్ఆర్ఎస్ ట్యాంకులు, జీఎల్ఎస్ఆర్ ట్యాంకులు, సంప్‌లు ఉంటాయని, సంప్‌ల నిర్మాణంలో ఈ పథకానికి సంబంధించి 80శాతం వైఎస్ జగన్ హయాంలో పూర్తయ్యాయన్నారు. అలాగే పైపులైన్ కూడా 56శాతం లెంత్ పైపులైన్లు పూర్తయ్యాయన్నారు. పార్నపల్లె నుంచి రింగ్ రోడ్డు వరకు నీరు ఇచ్చిన జగన్‌మోహన్‌రెడ్డి గురించి చెప్పుకుంటారా, రింగ్ రోడ్డు నుంచి జూనియర్ కళాశాల వరకు నీరు ఇచ్చిన మీరు గురించి ప్రజలు గొప్పగా చెప్పుకుంటారా అని ప్రశ్నిస్తున్నానన్నారు. గత ఐదేళ్లలో మీరు ఒక్కసారి చూస్తే 2019 నాటికి సీబీఆర్ కెపాసిటీ 6టీఎంసీల సామర్థ్యం మాత్రమే ఉందని, ఏరోజు ఐదారు టీఎంసీలకు మించి నీటిని నిల్వ చేయలేని పరిస్థితి ఉండేదన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత రూ.270కోట్లను ఖర్చుపెట్టి నాలుగు గ్రామాల ప్రజలకు ఆర్అండ్ఆర్ డబ్బులు చెల్లించి 10టీఎంసీల నీరు నిల్వ చేసిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. మనం అధికారంలోకి వచ్చే నాటికి గండికోటలో 8టీఎంసీల నీటిని మాత్రమే నిల్వ చేసుకునే పరిస్థితి ఉండేదని, 2019లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక దాదాపు రూ.1000 కోట్లను ఖర్చుచేసి 18గ్రామాలకు ఆర్అండ్ఆర్ డబ్బులు చెల్లించి గండికోటను 8టీఎంసీల నుంచి 27టీఎంసీల నీరు నిల్వ చేసుకునే పరిస్థితి నెలకొందన్నారు.

ప్రజల గుండెల్లో జగనన్న

ఇవాళ గండికోటలో మనం జగన్‌మోహన్‌రెడ్డి పుణ్యమా అని 27టీఎంసీల నీరు నిల్వ చేసుకోగలుగుతున్నాం, చిత్రావతి, పైడిపాలెం, మైలవరం, సర్వరాయ సాగర్, వామికొండ ప్రాజెక్టులకు నీరు వస్తున్నాయన్నారు. తాగునీరు అవసరమైనప్పుడు మైలవరం ద్వారా పెన్నా నదికి నీటిని వదిలి ప్రొద్దుటూరు, మైదుకూరు, కడప నియోజకవర్గాలకు తాగునీరు ఇస్తున్నామన్నారు. ఆయన చేసిన మేలును రైతులు, ప్రజల గుండెల్లో పదిలంగా ఉంటే మీరేమో జగన్‌మోహన్‌రెడ్డి ఏమి చేయలేదని సిగ్గులేకుండా అబద్దాలు చెబుతారా అని ప్రశ్నిస్తున్నానన్నారు. వైఎస్సార్ మెడికల్ కళాశాలకు వైఎస్సార్ పేరును తొలగించారని, ఈ ఏడాది కాలంలో మీరు చేసిన గొప్ప పని అని ఎద్దేవా చేశారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వేముల మండలంలో యూసీఐఎల్ పరిధిలోని గ్రామాలను దృష్టిలో ఉంచుకుని చిత్రావతి నుంచి గిడ్డంగివారిపల్లెకు, గిడ్డంగివారిపల్లె నుంచి యూసీఐఎల్ పరిధిలోని గ్రామాల చెరువులకు నీరు ఇచ్చి సర్ఫేజ్ వాటర్ ద్వారా ప్రతి ఎకరాకు నీరు ఇవ్వాలని చెప్పి యురేనియం ప్రభావిత గ్రామాలకు అండగా నిలవాలని చెప్పి జగన్‌మోహన్‌రెడ్డి చూస్తే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏడాది కాలంలో కనీసం లక్ష రూపాయలు పని చేసిందా అని చెప్పి ప్రశ్నిస్తున్నానన్నారు. గ్యాస్ సిలిండర్లు అన్నారు మొత్తం గ్యాసే, అదేవిధంగా ఎంతమంది పిల్లలుంటే అంత మందికి అమ్మఒడి ఇస్తామన్నారు, మరి ఇప్పటివరకు ఒక్కరికి కూడా రూ.15వేలు ఇచ్చిన దాఖలాలు లేవన్నారు.

సంవత్సర కాలంలో చేసిందేమి లేదు

కూటమి ప్రభుత్వం సంవత్సర కాలంలో చేసిందేమి లేదని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్వీ సతీష్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. వెన్నుపోటు ర్యాలీ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు కేవలం జిమ్మిక్కులతో కాలం వెళ్లదీస్తున్నారన్నారు. ఈ సంవత్సర కాలంలో ఏ పథకం చంద్రబాబు అమలు చేయలేదన్నారు. కేవలం పింఛన్లను రూ.1000లకు పెంచి అందజేస్తున్నారన్నారు. రాష్ట్రంలోని వనరులను చంద్రబాబు నాయుడు, ఆయన కుమారుడు దోచుకుంటున్నారన్నారు. ప్రస్తుతం పరిస్థితి ఎలా ఉందంటే శ్రీకాళహస్తిలోని పూజారుల వద్ద కూడా రౌడీ మామూలు టీడీపీ నాయకులు వసూలు చేస్తున్నారన్నారు. అలాగే అహోబిలంలోని బిక్షగాళ్ల వద్ద కూడా ఈ ప్రభుత్వం బెదిరించి మామూళ్లు వసూలు చేస్తోందన్నారు. రాబోయే కాలంలో చంద్రబాబుకు ప్రజలు కచ్చితంగా బుద్ధి చెబుతారన్నారు.

వేముల : వైఎస్సార్‌సీపీ రాష్ట్ర పిలుపు మేరకు జిల్లాలోని పులివెందుల, జమ్మలమడుగు, కమలాపురం నియోజకవర్గాల్లో 'వెన్నుపోటు దినం' కార్యక్రమం భారీ ఎత్తున నిర్వహించారు. దండులా కదలి 'కూటమి'పై వైఎస్సార్‌సీపీ శ్రేణులు దండెత్తారు. కూటమి ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. బుధవారం వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జి నాగేల్ల సాంబశివారెడ్డి, జెడ్పీటీసీ కె.వెంకట బయపురెడ్డి, మాజీ జెడ్పీటీసీ మరకా శివకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పులివెందులలో నిర్వహించిన వెన్నుపోటు దినం కార్యక్రమానికి భారీగా మండల వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. ఈ కార్యక్రమానికి వైఎస్సార్‌సీపీ నాయకులు శ్రీరామిరెడ్డి, వెంకటనారాయణ, రాఘవరెడ్డి, రామసుబ్బారెడ్డి, చలపతి, రాధాకృష్ణయ్య, ఆంజనేయులు, వెంకట శివారెడ్డి, రమేష్‌రెడ్డి, శ్రీధర్, గంగిరెడ్డి, మదార్‌వల్లి, మున్నీర్, కోఆప్షన్ సభ్యులు మండి మా పీరా, గంగులయ్య, జర్మియా, గౌస్ పీరా, ముసలయ్య, ప్రభాకర్, మహేంద్రారెడ్డి, మల్‌రెడ్డి, వెంకట్రామిరెడ్డి, బ్రహ్మంరెడ్డి, వేమనారాయణరెడ్డి, చెన్నారెడ్డి, రాఘవరెడ్డి, నారాయణ, చంద్రశేఖరరెడ్డి, రెడ్డయ్య, శ్రీనివాసులరెడ్డి, సుబ్బారెడ్డి, మహేశ్వరరెడ్డి, చంద్రశేఖరరెడ్డి, రామాంజనేయరెడ్డి, శ్రీనువాసులరెడ్డి, చలమారెడ్డి, రామాంజనేయరెడ్డి, రామచంద్రారెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, వెంకటరామిరెడ్డి, నారాయణస్వామి, హేమాద్రిరెడ్డి, వీర రాఘవరెడ్డి, హరినాథరెడ్డి, గంగాధరరెడ్డి, శ్రీనివాసులరెడ్డి, నరసింహారెడ్డి, రాజారెడ్డి, గంగిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, జగదీశ్వరరెడ్డి, నారాయణరెడ్డి, లక్ష్మిరెడ్డి, గంగిరెడ్డి, శ్రీనివాసులరెడ్డి, రాజారెడ్డి, వెంకటశివారెడ్డి, ఆంజనేయరెడ్డి, శ్రీనివాసులరెడ్డి, శివశంకర్‌రెడ్డి, నాగమల్లారెడ్డి, రాజారెడ్డి, అశోక్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, చిన్నిరెడ్డి, లక్ష్మిరెడ్డి, బాల గంగిరెడ్డి, భువనేష్ కుమార్‌రెడ్డి, అర్జున్, మహేశ్వరరెడ్డి, రంగనాథం, లింగేశ్వరయ్య, శ్రీనువాసులు, రవిశంకర్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డిలతోపాటు పెద్ద ఎత్తున కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

లింగాల రామలింగారెడ్డి ఆధ్వర్యంలో..

పులివెందులలో చేపట్టిన వెన్నుపోటు దినం ర్యాలీకి వేల్పుల నుంచి వైఎస్సార్‌సీపీ మండల పరిశీలకులు లింగాల రామలింగారెడ్డి ఆధ్వర్యంలో భారీగా బైకులపై వెళ్లారు. అలాగే మాధవరెడ్డి, రవిశంకర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, ఆదినారాయణరెడ్డి, గంగిరెడ్డి, శంకర్‌రెడ్డి, సోమనాథరెడ్డి, రామకృష్ణారెడ్డి, సంజీవరెడ్డిలతోపాటు గ్రామం నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు, రాము యువసేన కార్యకర్తలు, అభిమానులు తరలి వెళ్లారు.

ర్యాలీకి తరలిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు

తొండూరు : పులివెందులలో వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో బుధవారం చేపట్టిన వెన్నుపోటు దినం ర్యాలీకి తొండూరు మండలం నుంచి భారీ ఎత్తున వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ ర్యాలీలో వైఎస్సార్‌సీపీ మండల నాయకులు, మండల అధ్యక్షుడు రవీంద్రారెడ్డి, మండల పరిశీలకుడు రామ మునిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు శశికాంత్ రెడ్డి, మాజీ డైరెక్టర్లు సురేష్ రెడ్డి, శివశంకర్ రెడ్డి, తాలూకా కార్యదర్శి దశరథ రామిరెడ్డి, ఎంపీటీసీ జయశంకర్, కో ఆప్షన్ మెంబర్ ప్రకాష్ రావు, జేసీఎస్ కన్వీనర్ రజనీకాంత్ రెడ్డి, రైతు సంఘం నాయకులు, వెంకటరామిరెడ్డి, ఈశ్వర్ రెడ్డి, సర్పంచ్‌లు రామ సుబ్బారెడ్డి, గంగయ్య, గోపాల్, రమణారెడ్డి పాల్గొన్నారు.

పులివెందుల రూరల్ : రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పులివెందుల పట్టణంలో కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో వెన్నుపోటు దినం ర్యాలీకి పులివెందుల మండల పరిధిలోని గ్రామాల నుంచి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. పులివెందుల మండలం పరిధిలోని వైఎస్సార్‌సీపీ నాయకులు బలరాం రెడ్డి, అజ్జుగుట్ట భాస్కర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు విశ్వనాథ్ రెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ సర్వోత్తమ్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు మహేశ్వర్ రెడ్డి, డిష్ వెంకట్ రెడ్డి, దశరథ్ నాయక్, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ చిన్నప్ప, బీవీ సుబ్బారెడ్డి, వెంగముని, శివ, సూర్యనారాయణ, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

కదం తొక్కిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు

సింహాద్రిపురం : పులివెందులలో వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన వెన్నుపోటు ర్యాలీలో సింహాద్రిపురం మండల వైఎస్సార్‌సీపీ శ్రేణులు కదం తొక్కారు. ర్యాలీలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు సీబీ కిషోర్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, బ్రహ్మానంద రెడ్డి, అరవిందనాథరెడ్డి, రాజగోపాల్ రెడ్డి, ముక్కంటి బాబు రెడ్డి, వెలుగోటి చంద్రశేఖర్ రెడ్డి, కృష్ణారెడ్డి, పవన్ చంద్రారెడ్డి, శివారెడ్డి, మనోహర్ రెడ్డి, రాజబాబు, జాఫర్, జయచంద్రారెడ్డి, కరుణాకర్ రెడ్డి, నీలవర్ధన్ రెడ్డి, బషీర్, సుదర్శన్ రెడ్డి, ఒక్కడు, కంభం మహేశ్వర్ రెడ్డి, ప్రహ్లాద రెడ్డి, రఘునాథ రెడ్డి, మల్లికార్జున రెడ్డి, బాబు రెడ్డి, ప్రసాద్ రెడ్డి, నారాయణరెడ్డి, రిషికేశవరెడ్డి, శ్రీనివాసులు, కళ్యాణ్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, రవీంద్రనాథ్ రెడ్డి పాల్గొన్నారు.

వేంపల్లె : వేంపల్లె మండలం నుంచి పులివెందులకు వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమానికి స్థానిక వైఎస్సార్‌సీపీ నేతలు భారీగా తరలి వెళ్లారు. బుధవారం ఉదయం మండలం నుంచి దాదాపు 100 వాహనాల్లో బయలుదేరి వెళ్లారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ సతీష్ కుమార్ రెడ్డితోపాటు జెడ్పీటీసీ ఎం.రవి కుమార్ రెడ్డి, మండల కన్వీనర్ చంద్రఓబుల్ రెడ్డి, ఉపాధ్యక్షులు మునీర్ బాషా, సర్పంచ్ శ్రీనివాసులు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వేణుగోపాల్, రాష్ట్ర ప్రచార సంయుక్త కార్యదర్శి నిస్సార్ బాషా, మాజీ డైరెక్టర్ సల్మా, మాజీ సొసైటీ అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, సర్పంచ్ మునేష్, యూత్ కన్వీనర్ రవిశంకర్ గౌడ్, ఎస్సీ సెల్ కన్వీనర్ జయరాములు తరలివెళ్లారు.

చక్రాయపేట: కూటమి ప్రభుత్వం ప్రజలకు చేసిన మోసాలపై బుధవారం పులివెందులలో జరిగిన వెన్నుపోటు దినం ర్యాలీకి చక్రాయపేట నుంచి వైఎస్సార్‌సీపీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. మండల కన్వీనర్ బెల్లం ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, జెడ్పీటీసీ తాటిగొట్ల శివప్రసాదరెడ్డి, ఎంపీపీ మాధవీ బాలకృష్ణ, మండల యూత్ కన్వీనర్ రామాంజనేయరెడ్డి, మండల జేసీఎస్ కన్వీనర్ రామాంజులరెడ్డి, మండల వైఎస్సార్‌సీపీ ఉపాధ్యక్షులు రాంబాబు, సభాపతి నాయుడు, మండల ఉపాధ్యక్షులు వేదమూర్తి, గఫూర్, ఎంపీటీసీలు శ్రీనివాసులు, మోహన్‌రెడ్డి, గంగిరెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు వెంకటసుబ్బయ్య, సర్పంచులు కిరణ్ కుమార్ రెడ్డి, హర్షాద్, శంకర్ రెడ్డి, నరసింహులు, శ్రీధర్ రెడ్డి, లక్షుమయ్య, పురుషోత్తం నాయక్, హరిశేఖర్ నాయుడు, గంగయ్య, శ్రీనివాసులు, మల్‌రెడ్డి, శ్రీనివాసులు సురేష్ రెడ్డి, ఉత్తన్న, జనార్దన్‌రెడ్డి, పార్థసారథిరెడ్డి, ప్రతాప్, సుధాకర్, రఘునాథరెడ్డి, సుబ్బిరెడ్డి, కృష్ణారెడ్డి, జయచంద్రారెడ్డి, సూరి, వీరశేఖరరెడ్డి, రామభద్రప్పనాయుడు, రాంజబాబు, గంగయ్య, సుబ్బయ్య, రమణారెడ్డి, మోహన్‌రెడ్డి వెళ్లారు.

లింగాల : కూటమి ప్రభుత్వం ప్రజలకు చేసిన మోసాలపై బుధవారం పులివెందులలో జరిగిన వెన్నుపోటు దినం ర్యాలీకి లింగాల మండలంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు భారీగా పులివెందులకు వెళ్లారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బాబురెడ్డి, రైతు విభాగ నియోజకవర్గ కన్వీనర్ సారెడ్డి చంద్రశేఖరరెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి వెళ్లి నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

వల్లూరు (చెన్నూరు) : చెన్నూరు మండలం నుంచి కూటమి ప్రభుత్వ విధానాలపై వైఎస్సార్‌సీపీ పిలుపు మేరకు కమలాపురంలో నిర్వహించిన ×వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమానికి చెన్నూరు మండలం నుంచి పార్టీ నేతలు బుధవారం భారీగా తరలివెళ్లారు. వైఎస్సార్‌సీపీ నాయకులు భాస్కర్ రెడ్డి, సురేష్ యాదవ్, నిరంజన్ రెడ్డి, మెడికల్ రవి ఉమామహేశ్వర్ రెడ్డి, మిట్ట కేశవరెడ్డి, గుమ్మల్ల సాయికుమార్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, సంతోష్, రమణయ్య, సుబ్బారెడ్డి,క రుణాకర్, శేఖర్, మధు, సిద్దేశ్ తదితరులు తరలివెళ్లారు.

అసమర్థ పాలన

కొండాపురం: యర్రగుంట్ల వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ఆఫీస్ దగ్గర నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు వెన్నపోటు దినం నిరసన కార్యక్రమంకు కొండాపురం నుంచి నాయకులు, కార్యకర్తలు బుధవారం తరలివెళ్లారు. ఎన్నికల సమయంలో చెప్పిన కూటమి నాయకులు ఏ ఒక్క హామినేరవేర్చలేదు. కూటమి ప్రభుత్వం అసమర్థ పాలనను వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధి పేరుతో దోచుకుంటున్నారు

- వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పి.రవీంద్రనాథ్‌రెడ్డి,
- ఎమ్మెల్సీ పి. రామసుబ్బారెడ్డి

జమ్మలమడుగు: అమరావతి అభివృద్ధి పేరు చెప్పి దొచుకుంటున్నారని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పి.రవీంద్రనాథ్‌రెడ్డి ధ్వజమెత్తారు. బుధవారం వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు పట్టణంలో ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో వెన్నుపోటు దినం ర్యాలీ నిర్వహించి ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ సాయిశ్రీకి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాది అవుతున్న ఇంత వరకు ఎటువంటి అభివృద్ధి గాని సంక్షేమ పథకాలు అమలు చేయలేదని దుయ్యబట్టారు. నాడు ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచి అధికారంలోనికి వచ్చిన చంద్రబాబు ప్రజలందరికి వెన్నుపోటు పొడవడం నైజంగా మారిపోయిందని పేర్కొన్నారు.

రైతులకు గిట్టుబాటు ధర లేదు

కూటమి ప్రభుత్వంలో రైతులు పండించిన పంటలకు సరైన గిట్టుబాటు ధరలు లేక అల్లాడిపోతున్నారని ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి పేర్కొన్నారు. జమ్మలమడుగు నియోజకవర్గంలో దాల్మియా పరిశ్రమ వల్ల మూడు గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారు. అధికారంలోనికి రావడం కోసం కూటమి ప్రభుత్వం మోసపూరితమైన వాగ్దానాలు ఇచ్చి అధికారంలోనికి రాగానే వాటిని తుంగలోతొక్కారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో పట్టణం నుంచి వైఎస్సార్‌సీపీ నాయకులు గిరిధర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు పోరెడ్డి మహేశ్వరరెడ్డి, మల్కిరెడ్డి హనుమంతరెడ్డి, రఘునాథ్ రెడ్డి, ముల్లాజానీ, లక్షుమయ్య, మార్బల్ శ్రీను, మున్సిపల్ వైస్‌చైర్మన్ సింగరయ్య, కిరణ్, పోచిరెడ్డి, జనర్దన్, సంగీత, మైలవరం నాయకులు దన్నవాడ మహేశ్వరరెడ్డి, శివ గురివ్వరెడ్డి, జగదీశ్వరరెడ్డి, తలమంచిపట్నం వినయ్, లక్షుమయ్య యాదవ్, మిలటరి గుర్విరెడ్డి, ప్రసాద్, పురుషోత్తం రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, చిన్నయ్యరెడ్డి, పెద్దముడియం మండలం నుంచి మండల కన్వీనర్ విష్ణువర్ధన్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, విశ్వనాథ్‌రెడ్డి, చిట్టెపు విశ్వనాథ్‌రెడ్డి, కృష్ణారెడ్డి, భరత్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, పాపి వీరారెడ్డి, భాస్కర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి మహేష్, పెద్ద పసుపల రమణారెడ్డి, వెంకటసుబ్బారెడ్డి , కిరణ్, పెద్దపసుపల శేఖర్‌రెడ్డి మధుసూథనరెడ్డి కొట్టాలపల్లి నారాయణరెడ్డి, తులసీరెడ్డి, సుదర్శన్‌రెడ్డి పాలూరు మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు హామీలు నీటి మూటలు



కమలాపురం: వైఎస్సార్‌సీపీ శ్రేణులతో కలిసి ర్యాలీలో పాల్గొన్న నరేన్ రామాంజులరెడ్డి

కమలాపురం: కూటమి పాలన ఏడాది పూర్తి చేసుకోవడంతో చంద్రబాబు ఇచ్చిన హామీలు విస్మరించి ప్రజలకు వెన్నుపోటు పొడవడంతో పార్టీ అధిష్టానం పిలుపు మేరకు బుధవారం పట్టణంలో వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి నరేన్ రామాంజులరెడ్డి ఆధ్వర్యంలో వెన్నుపోటు దినం నిరసన ర్యాలీ నిర్వహించారు. ఖాజీపేట రోడ్డులోని గయాస్ ఫిల్లింగ్ స్టేషన్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి తహసీల్దార్ శివరామిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. అనంతరం నరేన్ రెడ్డి మాట్లాడుతూ సీఎం చంద్రబాబు వెన్నుపోటుకు అంబాసిడర్‌గా నిలిచారన్నారు. బాబు ష్యూరిటీ... వెన్నుపోటు గ్యారంటీ అని చమత్కరించారు. చంద్రబాబును అన్ని విధాలా అందలమెక్కించిన ఎన్టీఆర్‌నే వెన్నుపోటు పొడిచారని గుర్తు చేశారు. బాబు హామీలన్నీ నీటి మూటలేనని ధ్వజమెత్తారు. వైఎస్సార్‌సీపీకి అనుకూలంగా పని చేశారని ఐఏఎస్, ఐపీఎస్ అధికారులతో పాటు, ప్రశ్నించిన వైఎస్సార్‌సీపీ నాయకులపై తప్పుడు కేసులు బనాయించి జైలుకు పంపడమే ప్రభుత్వ పెద్దలు పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాలు పరాకాష్టకు చేరుతున్నాయని, మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను ప్రభుత్వం నిరోధించలేక పోతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి వచ్చిన వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల కన్వీనర్లు ఉత్తమారెడ్డి, అబ్బిరెడ్డి వీరారెడ్డి, జీఎన్ భాస్కర్‌రెడ్డి, రఘునాథరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రమణారెడ్డి, రాష్ట్ర నాయకులు సాయినాథ శర్మ, సంబటూరు ప్రసాద్‌రెడ్డి, మాసీమ బాబు, జిల్లా నాయకులు రాజుపాళెం సుబ్బారెడ్డి, గంగాధర్ రెడ్డి, సుమిత్రా రాజశేఖర్ రెడ్డి, చెన్నకేశవరెడ్డి, ఇస్మాయిల్, హిదాయత్, సాదిక్, ఆర్‌వీఎన్ఆర్, లక్ష్మీ నారాయణరెడ్డి, వంశీధర్ రెడ్డి, మోహన్ రెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ బాలయ్య, చీర్ల సురేష్‌యాదవ్, గండి భాస్కర్, మణికంఠ శర్మ, జిలానీ బాషా, కొర్రపాటి సుదీర్, దేవదానం, నగేష్, భాస్కర్, షావలి, జావీద్, మోనార్క్, దాసరి సురేష్, శ్రీరాం రమణ, మర్రి సుబ్బన్న, నామాల శేఖర్, చంద్రపాల్, స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న స్కూటర్ ర్యాలీ

కమలాపురం పట్టణంలో బుధవారం నిర్వహించిన వెన్నుపోటు దినం నిరసన ర్యాలీలో భాగంగా వైఎస్సార్‌సీపీ యువత చేపట్టిన స్కూటర్ ర్యాలీ ఆకట్టుకుంది. వల్లూరు మండల కన్వీనర్ అబ్బిరెడ్డి వీరారెడ్డి ఆధ్వర్యంలో వల్లూరు మండల యువత స్కూటర్ ర్యాలీ చేపట్టారు. వల్లూరు నుంచి కమలాపురం వరకు ఈ ర్యాలీ సాగింది. అలాగే నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి సైతం స్కూటర్ ర్యాలీగా కమలాపురానికి తరలివచ్చి నిరసన ర్యాలీలో పాల్గొన్నారు.

విద్యావ్యవస్థను నిర్వీర్యం చేసిన 'కూటమి'

జమ్మలమడుగు: కూటమి ప్రభుత్వ పాలనలో విద్యా వ్యవస్థ నిర్వీర్యమైందని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం వైఎస్సార్‌సీపీ పిలుపు మేరకు ఎర్రగుంట్ల పట్టణంలో వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించి మున్సిపల్ కార్యాలయంలోని కమిషనర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాది అవుతున్న ఇంత వరకు ఒక్క హామీకూడ అమలు చేయలేక ఘోరంగా విఫలమైందన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు తమ్మిశెట్టి బాలయ్య, మండల అధ్యక్షులు శ్రీను, శ్రీధర్‌రెడ్డి, మల్లు వెంకట మోహన్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



జమ్మలమడుగు : వైఎస్సార్‌సీపీ శ్రేణులకు అభివాదం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

క్లుప్తంగా

రేపు ప్రముఖ వైద్య నిపుణులు రాక

పులివెందుల : పట్టణంలోని స్థానిక భాకరాపురంలో ఉన్న దినేష్ మెడికల్ సెంటర్ (గంగిరెడ్డి ఆసుపత్రి)లో శుక్రవారం ప్రముఖ వైద్య నిపుణులు రానున్నట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. చర్మవ్యాధుల ప్రముఖ వైద్య నిపుణురాలు డాక్టర్ సోరియాసిస్, తామర, గజ్జి, ఫంగస్ ఇన్‌ఫెక్షన్, మొటిమలు, బెదులు, దద్దుర్లు, చుండ్రు తదితర చర్మ వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు. చెవి, ముక్కు, గొంతు వ్యాధుల శస్త్ర చికిత్స వైద్య నిపుణులు డాక్టర్ చెవిలో చీము కారుట, చెవి నొప్పి, చెవిలో శబ్దములు, చెవిలో కర్ణబేరికి రంధ్రం, చెవిటి మిషన్లు అమర్చడం, చెవిలో బలపాలు, పూసలు తీయుట, ముక్కు దూలం సరిచేయుట, అలర్జీ, సైనుసైటిస్, ముక్కులో రక్తం కారుటకు, ముక్కులో బలపాలు, పూసలు తీయుట, ముక్కులో గడ్డలకు, ఎండోస్కోపి సైనస్ సర్జరీ, గొంతులో గడ్డలకు శస్త్ర చికిత్స, స్వర పేటికలో లోపాలకు చికిత్స చేస్తారని తెలిపారు. అలాగే గొంతులో ఇరుక్కుపోయిన చేప ముల్లులు, నాణేలు తీయుట, తలనొప్పి, తల తిరుగుట చికిత్స, చెవి, ముక్కు, గొంతునకు సంబంధించిన అనేక సమస్యలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తారు. ఈ అవకాశాన్ని పులివెందుల ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9963170177, 08568286189 అనే ఫోన్ నంబర్లకు సంప్రదించాలని కోరారు.

పండుగలు ప్రశాంతంగా జరుపుకోవాలి



మాట్లాడుతున్న డీఎస్పీ వెంకటేశ్వరరావు

జమ్మలమడుగు రూరల్: బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జమ్మలమడుగు డీఎస్పీ వెంకటేశ్వరరావు సూచించారు. బుధవారం పట్టణంలోని అర్బన్ పోలీస్‌స్టేషన్‌లో సీఐ ఎస్. లింగప్ప ఆధ్వర్యంలో హిందూ, ముస్లిం పెద్దలతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా బక్రీద్‌ను శాంతియుతంగా నిర్వహించుకొని, ఐక్యతను చాటుకోవాలన్నారు. ఎస్ఐ రామక్రిష్ణ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

రుచికరమైన భోజనం వడ్డించాలి

కమలాపురం: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు వంట ఏజెన్సీ నిర్వాహకులు నాణ్యమైన, రుచికరమైన, పరిశుభ్రమైన భోజనం అందించాలని ఎంఈఓ బేబి తెలిపారు. బుధవారం స్థానిక జెడ్పీ బాయ్స్ హైస్కూల్‌లో మండలంలోని అన్ని పాఠశాలల్లో పని చేస్తున్న వంట ఏజెన్సీ నిర్వాహకులకు ఎంఈఓ-2 సుభాషిణ అధ్యక్షతన నిర్వహించిన ఒక రోజు శిక్షణా కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన భోజనం వడ్డించడంలో వంట ఏజెన్సీల పాత్రే కీలకం అన్నారు. మెనూ తప్పని సరిగా పాటించాలని సూచించారు. మెనూలోని పోషక విలువలు, సమతుల ఆహారం ప్రాముఖ్యత గురించి తెలియజేస్తూ ఆరు రోజుల మెనూపై అవగాహన కల్పించారు. ఎంఈఓ -2 సుభాషిణి, హెచ్‌ఎం ఖాజా పర్వీన్ మాట్లాడుతూ విద్యార్థులకు పరిశుభ్రమైన వాతావరణంలోనే భోజనం వడ్డించాలని సూచించారు.

వివాహ వేడుకల్లో ఎంపీ



కాబోయే వధూవరులతో ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, నాయకులు

పులివెందుల : పులివెందుల నియోజకవర్గంలోని లింగాల మండలం బోనాల గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు సుదర్శన్ రెడ్డి, సోదరుడు చవ్వా రవిరెడ్డి కుమారుడు, మనోజ్ కుమార్‌రెడ్డి వివాహం పవిత్రతో గురువారం జరగనుంది. వివాహానికి సంబంధించిన వేడుకలు వేడుకలు పట్టణంలోని స్థానిక సీఎస్ఆర్ కల్యాణ మండపంలో బుధవారం రాత్రి జరిగాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, మాజీ ఆర్టీసీ చైర్మన్ మల్లికార్జునరెడ్డి, దుష్యంత్ రెడ్డి కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

బాడుగలు చెల్లించకపోతే సీజ్ చేస్తాం

వేంపల్లె : జెడ్పీ వాణిజ్య గదులకు చెందిన వ్యాపారులు బాడుగలు చెల్లించకపోతే అలాంటి గదులను సీజ్ చేసి వేలం పాట నిర్వహిస్తామని జెడ్పీ డిప్యూటీ సీఈఓ మైథిలి పేర్కొన్నారు. బుధవారం వేంపల్లెలో నాలుగు రోడ్ల కూడలిలో ఉన్న జెడ్పీకి చెందిన వాణిజ్య గదులను జెడ్పీ అధికారులతో కలిసి డిప్యూటీ సీఈఓ మైథిలి పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ వేంపల్లెలోని నాలుగు రోడ్ల కూడలిలో 40 జెడ్పీ గదులు ఉన్నట్లు చెప్పారు. 40 గదుల్లో 5 గదులు ఖాళీలు ఉన్నట్లు చెప్పారు. రూం నెంబర్లు 7,28 వాణిజ్య గదులకు చెందిన యాజమానుల నుండి 5.16 లక్షల బకాయిలు రావాల్సి ఉందని చెప్పారు. 35 గదుల నుండి రూ 20 లక్షల వరకు బకాయిలు రావాల్సి ఉందని తెలిపారు. వాణిజ్య గదులు వర్షానికి ఉరుస్తున్నాయని మరమ్మతులు చేయాలని దుఖాణాదారులు కోరారు. జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి మరమ్మతులు చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.



వేముల: ర్యాలీకి వెళుతున్న లింగాల రామలింగారెడ్డి తదితరులు



వేంపల్లె : ర్యాలీకి బయలుదేరిన వైఎస్సార్‌సీపీ నాయకులు



కమలాపురం: ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు